## పెదరాయుళ్లు

కవిజే కొరవ

నల్ పంచాయితీ అధికారి ఎం.రుద్రమ్మ ఈ నెల 21వ తేదిన స్థానిక గ్రామ పంచాయితీ కార్యాలయంలో బహిరంగ విచారణ జరుపగా సర్పంచ్ ఇవన్నీ తనకు తెలియక చేశానని ఒప్పుకొన్నారు. అలాగే సర్పంచ్ తనకు ఏ విషయాన్ని తెలియ పర్చడం లేదని, రికార్డులుకూడా సర్పంచ్ దగ్గరే వుంచుకొంటున్నారని ఆ గ్రామ కార్యదర్శి విచారణ అధికారుల ముందు ఫిర్యాదు చేశారు. దీంతో డివిజనల్ పంచాయితీ అధికారి రుద్రమ్మ సర్పంచ్ దగ్గర వున్న రికార్డులతో పాటు బందిలదొడ్డి తాళాన్నికూడా కార్యదర్శికి అందజేసి ఈ విషయంపై పూర్తి నివేదికను ఉన్నతాధి కారులకు అందిస్తానంది. ఈ విధంగా సర్పంచ్‌లు దొరకనంత కాలం దొరలుగా -దొరికిన తరువాత దొంగలుగా చెలామణి అవుతుంటే జిల్లా ఉన్నతాధికారులు కఠిన చర్యలు చేపట్టాలా, వద్దా?

### జొన్నవాడలో నవరాత్రి ఉత్సవాలు

జొన్నవాడ దేవస్థానంలో ఈనెల ఏడునుంచి 15వరకు శ్రీదేవి శరన్నవ రాత్రులు వైభవంగా జరుగుతాయని ధర్మకర్తల మండలి ఛైర్మన్ చీమల రమేష్ చెప్పారు. 7వతేది సోమవారం కలశస్థాపన, 8న త్రిపురాంబిక అలంకారం, 9న రక్తబీజ వధ అలంకారం,10మధుకైటభ వధ అలంకారం,11న రాజరాజేశ్వరీ అలంకారం, 12సరస్వతి అలంకారం,13న దుర్గాష్టమి, 14న మహర్నవమి,15న విజయదశమి అలంకారాలు చేస్తారని చెప్పారు. అమ్మవారి నిత్యాన్నదాన పథకానికి విరివిగా విరాళాలు అందించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఛైర్మన్ కోరుతున్నారు.

### అభివృద్ధి నిరోధకునిగా తయారైన ఎమ్డీఓ

వరికుంటపాడు ఎంపిడిఓ వింత వైఖరి, కుల వివక్షతల వల్ల మండలంలో అభివృద్ధి కుంటినడకన సాగుతోంది. మండలాధ్యక్షురాలిగా బిసి మహిళా కోటా కింద పోలిపోయిన వెంగమ్మ ఎన్నికైనప్పటి నుండి ఎంపిడిఓ ఆమె పట్ల నిర్లక్షవైఖరి ప్రదర్శిస్తూ, ఆమెకు చెప్పకుండా తెలియకుండా పరిపాలనా నిర్ణయాలు తీసుకొంటూ ఏకచత్రాధిపత్యం చెలాయిస్తున్నాడు. ఎంపిడిఓ మితిమీరిన తెలివితేటలు ప్రదర్శించి మండలాధ్యక్షురాలికి తెలియకుండా పాత తేదీలతో వున్నత వర్గానికి చెందిన కొంత మంది గ్రామస్థాయి నాయకులకు సాధారణ నిధుల నుండి చేసిన పనులకు, చేయని పనులకు వేలకు వేలు బిల్లులు చెల్లించారని ఆరోపణలున్నాయి. ఇదేమి పద్ధతని అడిగిన మండలాధ్యక్షురాలికి సమాధానం కరువైంది. ఎంపిడిఓ కేవలం తన సామాజిక వర్గానికి చెందిన రాజకీయ నాయకులు, మరికొంత మంది ఉద్యోగులను అక్కున చేర్చుకొని ప్రభుత్వ పథకాలలో ప్రాధాన్యతనిస్తున్నాడని విమర్శలున్నాయి.

మండలాధ్యక్షురాలు అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని ఎంపిడిఓ లెక్కలేనితనంగా వ్యవహరించడాన్ని శాసన సభ్యుడు కంభం విజయరామిరెడ్డి, మాజీ మంత్రి మాదాల జానకిరాంల దృష్టికి తీసుకొనిపోగా శాసన సభ్యుడు కంభం తీవ్రస్థాయిలో ఎంపిడిఓను మందలించి పద్ధతి మార్చుకోమని హెచ్చరించినా మార్పులేదు. మాజీమంత్రి మాదాల జానకిరాం పద్ధతి మారకుంటే చర్యలు వేరే రకంగా ఉంటాయని పరోక్ష హెచ్చరికలు చేసినా బేఖాతరు చేయటమేగాక, వారికి చేతనైతే బదలీ చేయించుకోమనండి. అంతేగాని అనవసరమైన వ్యాఖ్యలు ఎందుకంటూ వారి అనుచరుల వద్ద చెప్పినట్లు తెలిసింది. ఇటీవల కరవు బృందం వరికుంటపాడు మండలం జడదేవి పర్యటనకు వస్తే కలెక్టరు కన్నా పైస్థాయి అధికారిలాగా అరగంట ఆలస్యంగా రావటమేగాక సరైన సమాచారం కలెక్టరుకు అందించలేక పోవటంతో కలెక్టరు కరవు గురించి బృందానికి పూర్తిగా నివేదించలేక పోవటం ప్రత్యక్షంగా కనిపించింది. ఈ అధికారి ఆగడాలను అదుపుచేయాల్సిన బాధ్యత జిల్లా ఉన్నతాధికార్లకు లేదంటారా?

### వరకవిపూడి చెరువుగండి పూడేనా?

తోటపల్లిగూడూరు మండలంలో పిడతాపోలూరు డిస్ట్రిబ్యూటరీ క్రింద రెండు వేల ఎకరాల ఆయకట్టు గల్గిన వరకవిపూడి చెరువు వుంది. దీనికి చాలా సంవత్సరాల క్రితం గండిపడి చుక్కనీరు నిలవకుండా సముద్రంలోకి పోతున్నాయి. 'ఉప్పత్తులతో ఊరు చెడా? వాతనొప్పులతో వొళ్లు చెడా' అన్నట్లు రైతులు పద్ధికగా లేకపోవడంతో ఈ సమస్య అట్లానే వుంది. పనికి ఆహారం, వరద నిధులతో తాత్కాలికంగా రింగ్ బండ్ మరమ్మత్తులు చేసినా ఫలితం లేదు. ఇటీవల మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి 3లక్షలా 15వేలతో కూరపాటి కృష్ణారెడ్డికి బాధ్యత అప్పజెప్పినా సకాలంలో వేయక పోవడంతో ఆ నిధులు మురిగిపోయాయి. పైగా ఈ చెరువులో దురాక్రమణలు చోటు చేసుకొని ఏకంగా రొయ్యలు, చేపల సాగు చేస్తున్నారు. మరమ్మత్తులకు అవసరం లేకపోయినా చెరువుల మరమ్మత్తులకు అనుమతిస్తున్న పరిస్థితుల్లో వాస్తవంగా ఇబ్బందులనెదుర్కొంటున్న వరకవిపూడి రైతులకు న్యాయం చేయాల్సిన బాధ్యత జిల్లా కలెక్టరు, ఇరిగేషన్ అధికారులపై వుంది.

**ఇల్లు అమ్మబడును**

నెల్లూరు మద్రాస్ బస్టాండ్ దగ్గర వహాబ్‌పేట ప్రాంతంలో D.No:23/1525, 60 అంకణముల స్థలం గల యిల్లు అమ్మకానికి సిద్ధంగా వుంది. నీటి వసతి మరియు డ్రైనేజి వసతి కలదు. ఆసక్తిగల వారు ఈ క్రింది ఫోన్ నెంబరుకు సంప్రదించగలరు.

**ఫోన్: 325707**



జననం 18.11.1924 మరణం 19.9.2001

**ప్రథమ వర్ధంతి**

**కీ॥శే॥ చక్రాల జానకిరామ్ గారు**

(రిటైర్డ్ ప్రిన్సిపాల్, వి.ఆర్.కాలేజి, నెల్లూరు)

శాంతస్వభావుడు, సహనశీలి, మానవతావాది,
మాకు మార్గదర్శకులైన మీ మరణం తీరనిలోటు,
మరువలేని మీ జ్ఞాపకాలతో మీ ఆత్మకు శాంతి
చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ....

...కుటుంబ సభ్యులు

**ఉత్తరక్రియలు**



మా తండ్రిగారైన

**శ్రీ నాగారెడ్డి వెంకట్రామిరెడ్డి గారు**

తే1.10.2002ది మంగళవారం పరమపదించినారు.

తే 10.10.2002ది గురువారం - నిలుపు
తే11.10.2002ది శుక్రవారం - పెద్దకర్మ
తే12.10.2002ది శనివారం - ఎత్తురేవు

నెల్లూరు మాగుంట లేఅవుట్‌లోని మా స్వగృహమునందు జరుగును.

ఇట్లు
కుమారులు
నాగారెడ్డి హరికుమార్‌రెడ్డి
నాగారెడ్డి వివేకానందరెడ్డి
నెల్లూరు

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. Ph: 091-861-327354, Offset Printing at Zaminryot Press, Nellore.